# మాయమై పోతున్న మంఖాల్ రావికుంట చెరువు : పట్టించుకోని అధికారులు






**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామంలో 67వ వార్డు పరిధిలో సర్వే నెంబర్ 615, 614 లో రావి కుంట చెరువు కబ్జాకు గురవుతున్న మహేశ్వరం మండలం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్ యాదవ్, జగదీష్ యాదవ్, ఆరోపిం చారు. చెరువులు, కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వం వాల్టో చట్టం తీసుకొచ్చిన సంబంధిత అధికా రులు ల్యాండ్ మాఫియా, కబ్జాదా రులతో కుమ్మక్కై చూసి చూడన ట్లుగా వ్యవహరిస్తున్నారు అని స్థానికు లు విమర్శించారు. చెరువుకున్న ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్ టి ఎల్ ) ఉన్న హద్దు రాళ్లు తొలగించి 10 టిప్పర్ వాహనాలలో, రెండు జెసిపిలతో మట్టిని తెచ్చి లెవెల్ చేస్తున్నారు. రావికుంట చెరువు కబ్జాకు పాల్పడుతుంటే స్థానికులు అడ్డుకుంటే, భూమా పియ్య వారు దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువును కాపాడాలని కోరుతున్నారు. అడ్డుకున్న వారిలో మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగళ్ళ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్, యాదవ్, జగదీష్ యాదవ్, కే శ్రీనివాస్,ఆర్ ప్రకాష్,మంఖా ల్ రైతులు ఉన్నారు.



# పోలీస్ వాహనాల నిర్వహణ పక్కాగా ఉండాలి

## సూర్యాపేట ఎస్పీ నరసింహా

**విశ్వంభర,సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖలో డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహా సఫారీ యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వాహనాలను మంచి కండిషన్లో ఉంచాలని, వాహనాల నాణ్యత వచ్చేలా నిర్వహణ చేయాలని సూచించారు. పౌరులకు పోలీసు సేవలు అందించడంలో పోలీసు వారిని సంఘటన స్థలాలకు, బాధితుల వద్దకు చేర్చడంలో వాహనాలు, డ్రైవర్ సిబ్బంది కీలక విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణ సమయపాలనతో పని చేయాలని, వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు రక్షణ చర్యలు పాటించాలని కోరారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, పోలీస్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**విశ్వంభర, నల్లకుంట :** నల్లకుంట డివిజన్ లో రెండు బస్తీలలో నూతనంగా నిర్మించనున్న రెండు కమ్యూనిటీ హాళ్లకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వరనగర్‌లో రూ. 22.50 లక్షలతో కొత్త కమ్యూనిటీ హాల్, నర్సింహాబస్తీలో ఇప్పటికే ఉన్న లైబ్రరీ భవనంపై మరో అంతస్తును రూ. 22.25 లక్షల ఎంపీ నిధులతో నిర్మించేందుకు డివిజన్ కార్పొరేటర్ వై. అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట నియోజక వర్గంలోని అనేక బస్తీలు, కాలనీల్లో పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతంరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ జోషి, నాయకులు శ్యాంరాజ్, బాబు, ధర్మేందర్, లక్ష్మణ్, అనురాధ గుప్తా, జ్యోతి, సాయికుమార్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్




**విశ్వంభర, చింతపల్లి :** నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ రెండు రోజుల పాటు జెడ్పిహెచ్ఎస్ కుర్మేడ్ పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. గురువారం బహుమతి ప్రదానోత్సవం విజయవంతంగా ముగిసింది. నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య జీవనశైలి పెంపొందించడమే లక్ష్యంగా సీఎం కప్ టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని తెలిపారు. టోర్నమెంట్‌లో వివిధ క్రీడల్లో పాల్గొన్న చింతపల్లి, కొండ మల్లేపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చెందిన కోచ్‌లు ప్రకాష్ నారాయణ, కోటేష్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ అంజయ్య, జీహెచ్ఎం అనంత రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపీటీసీ కుంభం శ్రీశైలం, పీడీలు చంద్రయ్య, ఎల్లయ్య, రంగా నాయక్, తస్లీమ్, ఇద్దయ్య, మల్లేష్, శ్రీను నాయక్, సైదులు, వెంకట్, రెహానా, నాగలక్ష్మి, రవీందర్ తదితరులు విశేషంగా పాల్గొన్నారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీ మూడో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



**విశ్వంభర,సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజక వర్గంలోని ఇంద్రేశం మున్సిపా లిటీ, ఐనోల్ (3వ వార్డు) లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంబరి స్వప్న మహేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , పటాన్‌చెరు ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను స్వప్న మహేష్ యాదవ్ ప్రజలకు వివరించారు.? డ్రైనేజీ, తాగునీరు ,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, "హస్తం" గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.?ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి విషయంలో రాజీపడం

## 14వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఛాయా శాంత్ కుమార్



**విశ్వంబర, సదాశివపేట:** 14వ వార్డు అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడమని బీఆర్ఎస్ అభ్యర్థి ఉల్లిగడ్డల ఛాయా శాంతు కుమార్ అన్నారు .వార్డులో ఇంటింటి ప్రచారంచేశారు. తనను గతంలో ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపించాలని ,ఈమారు ఎన్నికల్లో గెలిపిస్తే ఐదేళ్లు సేవలందిస్తానని ఆమె అన్నారు. గతంలో తాను కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డులో గల్లి గల్లి లో శాశ్వత మంచినీటి ట్యాంకులు నిర్మించామని, అర్హులకు పింఛన్లు అందించామని, త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధి దీపాలు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించి వార్డును తీర్చిదిద్దామని ఆమె గుర్తు చేశారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడబోమని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని, గల్లీల్లో కొత్త సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచారు. ప్రజాసేవను గుర్తించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద నరసింహ గౌడ్, ఉల్లిగడ్డ శాంతు కుమార్, చందు గౌడ్, చిన్న నరసింహ గౌడ్ ,గణేష్ కృష్ణ గౌడ్, విల్లాస్, మోహన్ సాగర్, జనార్ధన్ పాల్గొన్నారు.

# నాగారంలో ఎరువుల దుకాణంలో కలెక్టర్ తనిఖీ



**విశ్వంభర, నాగారం :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్ ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. షాపులో నిల్వ ఉన్న యూరియా బస్తాలు ఇతర ఎరువుల వివరాలను ఏవో కృష్ణ కాంత్ ను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లు 430 యూరియా నిల్వలు ఉన్నట్లుగా నమోదు చేయడం గమనించిన కలెక్టర్ యూరియా నిల్వలను పరిశీలించారు. కొనుగోలు యాప్ ద్వారా రైతులు యూరియా కొనుగోలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ యాప్ రైతులకు లాభదాయకంగా ఉందా లేదా అని డీలర్ మల్లయ్య ను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ఎరువులు రైతులకు అందే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్, ఎంపీడీవో భీమ్ సింగ్, తదితరులు ఉన్నారు.

# 15 మంది విద్యార్థులకు కళ్లద్దాల అందజేత



**విశ్వంభర, ఆమనగల్లు:** గత నెల 29న చంద్రధన హై స్కూల్ లో కంటి పరీక్షల నిర్వహణ అనంతరం 15 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉందని గుర్తించిన లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ గురువారం 15 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందించారు. ప్రముఖ ఆప్థమాల జిస్ట్ లయన్ చంద్రశేఖర్ కంటి సమస్యలు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని స్కూళ్లలో లయన్స్ క్లబ్ అధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి , సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ళద్దాల పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం రాంపూర్ హై స్కూల్ లో 60 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 5 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉందని గుర్తించి, వారికి త్వరలోనే కళ్లద్దాల పంపిణీ చేస్తామని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ గంప శ్రీను , ట్రెజరర్ లయన్ శ్రీనివాస్ రెడ్డి,పి ఆర్ ఓ పాషా , పాఠశాల ప్రిన్సిపాల్ శోభ రాణి , వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్, మణిపాల్ రెడ్డి,వార్డు సభ్యులు బాలరాజు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారదర్శక వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాలి : కేఎల్ఆర్

**విశ్వంభర, మహేశ్వరం:** ప్రజా సమస్యలకు, ప్రభుత్వానికి మధ్య మీడియానే వారధిగా పని చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జర్నలిస్ట్ ల క్యాలెండర్ ను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పారదర్శక మానవీయ కథనాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని మీడియా మిత్రులకు సూచించారు. ఇన్వెస్టిగేషన్ స్టోరీల ద్వారా అవినీతిని బయటపెట్టాలని కోరారు. ప్రజాపాలనలో ప్రతీ పౌరుడికి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కిచ్చెన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు ,జర్నలిస్టులు,వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# 37 మంది బైండోవర్: టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి



**విశ్వంభర, మహబూబాబాద్:** మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ పి. ఐపిఎస్ ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం 37 మందిని మహబూబాబాద్ ఎమ్మార్వో కు బైండోవర్ చేశామణి మహబూబాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజలు భయం లేకుండా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సబ్ ఇన్స్పెక్టర్లులు . షాకీర్, . మౌనిక, అలీం హుస్సేన్, సూరయ్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**విశ్వంభర, నాగారం:** జిల్లా ఎస్పీ నరసింహ గురువారం నాగారం పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ ప్రసన్న కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు, అసాంఘిక కార్యకలాపాల నిరోధం, పాత నేరస్తుల కదలికలపై నిఘా, రౌడీ షీటర్ ల పై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు. "పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి, పారదర్శకంగా పని చేయాలి, బాధితులకు సత్వర సేవలు అందించాలి" అని ఆయన ఆదేశించారు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాధితుల ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు, వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ సిఐ నాగేశ్వరరావు, నాగారం

# 6 వ వార్డు కాలనీలో బిజెపి అభ్యర్థి ప్రచారం



**విశ్వంబర, సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం శ్రీకృష్ణ నగర్ కాలనీలో బిజెపి 6 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సౌదపురం కావ్య ఇంటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . కృష్ణానగర్ కాలనీకి సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏ పని కావాలన్నా సెంట్రల్ మినిస్టర్ దగ్గరికి వెళ్లి మాట్లాడి నిధులు తీసుకొచ్చి నేనే చేపిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వేణుమాధవ్ సీనియర్ నాయకులు మణికరావు మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ కాల్ నివాసులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలు పాటించాలి

- డిసిపి నారాయణరెడ్డి, ఏసీపి జానకి రెడ్డి




**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగలు మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి, ఏసీపి జానకి రెడ్డి విటాయిపల్లిలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నియమాలని ఎవరు అతిక్రమించోద్దని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేదని, చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే క్షమించబోమని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి.. ఎస్సై వెంకటేష్ సూచనలు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**విశ్వంభర,గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలో సీనియర్ లీడర్ గులాం హైదర్ అక్బల్ తిరిగి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ప్రతాప్ రెడ్డి, డాక్టర్ యాదవరెడ్డి, రోజా, శర్మ, మద్రాసు శ్రీనివాస్,మలేశం సమక్షంలో చేరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియుద్దీన్ ఖాజా, వీరసత్ అలీ, సయీద్, అజీజ్, యూసుఫ్ఉద్దీన్, రహిముద్దీన్, నవాజ్, మీరా, షేర్ అలీ, శిరిశ, రాజు పాల్గొన్నారు.

## క్లాసీఫైడ్

**డాక్యుమెంట్లు పోయినవి**

మొల్లగాసి పద్మకు సంబంధించిన సేల్ డీడ్ డాక్యుమెంట్లు ఎల్బీనగర్ నుంచి మహేశ్వరంకు బస్సులో పోతుండగా పోయినవి. డాక్యుమెంట్ నం. 32743/2019. దొరికిన వారు సెల్: 9502975487, 9700009448కు సంప్రదించగలరు.